తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాదాద్రి భువనగిరి
సోమవారం
24 మార్చి 2025
పేజీలు : 8

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

**ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఎస్సై గోపికృష్ణ**



**పెన్ పహాడ్, మార్చి 23 (జనంసాక్షి) :** మండలంలో ఇసుక అక్రమ రవాణా జరగ కుండా ఎస్సై కస్తాల గోపికృష్ణ పటిష్ట చర్యలు చేపట్టారు. ఆదివారం మండల పరిధిలోని దోస పహాడ్, నాగుల పహాడ్ గ్రామాల నుండి మూసి నది లోపలికి పోయే రహ దారికి మధ్యలో కందకం తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఎక్కడా కూడా ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని, ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎస్సై తీసుకుంటున్న చర్యల పట్ల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం..

**విద్యుత్ వినియోగదారులు సహకరించాలి**

**పి.ఏ.పల్లి,మార్చి 23(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలంలోని న 33/11KV పుట్టంగండి సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు ఉన్నందున సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వడ్డిపట్ల, పడమటితండా, చింతల్‌తండా, పుట్టంగండి, పావురాలగట్టు, నక్కలపెంట తండ లోని విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిలిపి వేయడం జరుగుతుంది అని అంగడిపేట విద్యుత్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.కావున గృహ,వాణిజ్య వినియోగ దారులు, రైతులు అందరు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డీఏలను ప్రకటించాలి

**ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**




**సూర్యాపేట ప్రతినిధి,మార్చి 23 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించా లని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశానికి సంఘ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని అన్నారు.పెండింగ్ లో ఉన్న సప్లమెంటరీ బిల్లులను మార్చి నెల చివరి నాటికి చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేయుటకై మండల కేంద్రంలో, మేజర్ గ్రామపంచాయతీలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసుకుని మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి తరగతికి 20 మంది విద్యా ర్థులు, ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండేలా ప్రధానోపాధ్యాయులు అదనంగా ఉండేలా తెలుగు ఆంగ్ల మాధ్యమాలను నిర్వహించా లన్నారు. డిటెన్షన్ విధానాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయకూడదని సూచించారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. రాములు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించాలని ,సర్వీస్ పర్సన్స్ ,మధ్యాహ్న భోజన కార్మికుల యొక్క పెండింగ్ బిల్లు వెంటనే మంజూరు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమ నేత వెంకటస్వామి, భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సభలను నిర్వహించి వారికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అరుణభారతి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్య దర్శులు నాగేశ్వరరావు, బి.ఆడమ్, బి.రమేష్, డి.శ్రీనివాసాచారి , ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్.సీనయ్య, పి.అభినవ్, ఆర్.శ్రీను, పి.నాగేశ్వరరావు, పి.కర్ణాకర్ రెడ్డి, ఏ.సీనయ్య , బి.నాగేశ్వరరావు, పి.మైసయ్య డి.రమేష్, డి.బిక్షం, బాబు, వంశీ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సంకెళ్ల మైసమ్మ అమ్మవారి జాతర

**పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి మార్చి 23 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామం లో ఆదివారం నాడు వీర బోనము, బోనాల కార్యక్రమం, అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం యాదవ్ ఈవెంట్స్ నెల్లూరు వారిచే డాన్స్ ప్రోగ్రామ్స్, జబర్దస్త్ కామెడీ షో, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడు గుల ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మాజీ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీరు లేకపోతే మానవుడికి మనుగడ లేదు

వార్తా 2వ పేజీలో

# పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు

**సబ్బండ వర్గాల ప్రజలకు చేరువగా జనయేత్రి ఫౌండేషన్ సేవలు**

**ముస్లింలకు రంజాన్ కిట్లు పంపిణీ : డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**




**మిర్యాలగూడ, మార్చి 23 (జనంసాక్షి)**
ముస్లిం సోదర సోదరీమణులంతా రంజాన్ ఉపవాస దీక్షలను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆకాంక్షించారు. జనయేత్రి ఫౌండేషన్ సేవలు అన్ని వర్గాల ప్రజలకు చేరువ అవుతున్నందుకు గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. మిర్యాలగూడ పట్టణంలో జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో ముస్లిం సోదర,సోదరీమణులకు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆదివారం రోజు 120 నిరుపేద కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కుల మతాలకతీతంగా ఉభయ రాష్ట్రాలలో ఉన్నటువంటి జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు సహకరించిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కోవిడ్ సృష్టించిన కల్లోలం నుంచి లక్షలాది కుటుంబాలు ఇంకనూ కొలుకోలేదని అన్నారు. నిరుపేద ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసంలో శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ గారు, ముస్లిం మత పెద్ద ముఫ్తి ఇమ్రాన్ గారు , నల్గొండ జిల్లా కార్యదర్శి తాజ్ బాబా గారు నల్గొండ జిల్లా కు కాబోయే మహిళా అధ్యక్షురాలు జరీనా గారు కాబోయే నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరోజు యాదగిరి గారు , అమీర్ అలీ , షాహిర్ రఫీ సీతారాం అభిరేండ్ల సందీప్, ఫహీం రషీద్, రుబీనా రుహీన, జరిన ,సన, మేఘన పంషు, సుబ్రహ్మణ్యం, సాదిక్, రోహిద్, సూర్యాపేట జిల్లాకు కాబోయే వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ గారు , తదితరులు పాల్గొన్నారు.

**నిబద్ధతకు నిలువెత్తు దర్పణం :**
నిబద్ధత, అంకిత భావంతో సేవలందించడంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని జనయేత్రి ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్ గారు తెలిపారు. మరొక ముఖ్య అతిథిగా హాజరైన ముస్లిం మత పెద్ద ముఫ్తి ఇమ్రాన్ గారు మాట్లాడుతూ ఓ వైపు వృత్తి ధర్మాన్ని నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ప్రశంసించారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో వందలాది కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను, మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు పరీక్షా సామాగ్రిని , నిరుపేదలకు తన వంతుగా మందుల పంపిణీ కూడా చేయడం జరుగుతుంది, కులమతాలకతీతంగా కార్తీక మాసంలో దీక్షలో ఉన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు, క్రైస్తవులకు, సిక్కులకు నిత్యావసర సరుకులు,అందజేశారని చెప్పారు. ఆపదలో ఉన్న అభాగ్యులకు అపద్భాందవుడయ్యారు. సరస్వతీ పుత్రులకు తన వంతుగా ఆర్థిక సహకారం అందజేస్తూ విద్యా వ్యాప్తికి అదేవిధంగా ప్రతి నెల మిర్యాలగూడ మరియు పరిసర ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పట్టణములోని ప్రముఖ వైద్యులచే సామాన్యులకు అందుబాటులో వైద్యాన్ని అందజేయడానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నిరాశ్రయులకు నిస్సహాయులకు నిర్భాగ్యులకు ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తూ మానవ జన్మకు సార్థకత చేసుకోవాలని తెలియజేశారు.



## సిపిఐ లో పలువురు చేరిక

**ఆళ్లపల్లి మార్చి 23 (జనంసాక్షి)**
సిపిఐ లో జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష మండల పర్యటనలో భాగంగా పలువురు ఆదివారం చేరారు. కాంగ్రెస్ నుంచి తాళ్లపల్లి రమేష్, పలు పార్టీల నుంచి ప బొమ్మల శంకరయ్య, బొమ్మల నారాయణ, కొమరం రాంబాబు తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ,రాంబాబు, మాజీ ఎంపీపీ కొమరం హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న బిజెపి బిజెఎంసి జాతీయ ప్రధాన కార్యదర్శి తో సమావేశం



**చంద్రుగొండ ,మార్చి 23( జనంసాక్షి):**
ఈనెల 29న చంద్రుగొండ మండలం అయ్యన్న పాలెం ఎస్సార్ గార్డెన్స్ లో బిజెపి బిజెఎంసి ఆధ్వరంలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తున్నట్లు బిజెఎంసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి బిజెఎంసి జాతీయ ప్రధాన కార్యదర్శి దక్షిణ భారత ఇన్చార్జ్ ఎస్ పవర్ హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమానికి ప్రతి మండలం నుండి 20 మంది కమిటీలో ఉన్న వారు మాత్రమే హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు , ఐలయ్య, మల్లేష్ ,రాందాస్ సీతాకుమారి తదితరులు పాల్గొన్నారు.



# వెంటనే ప్రతి సొసైటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి డిమాండ్**

**కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు**

**2225 రూపాయలు ఇచ్చిన ధరకే కొనుగోలు చేయాలి**



**చింతకాని, మార్చి 23 (జనంసాక్షి)**
చింతకాని మండల పరిధిలోని నాగలవంచ గ్రామంలో మొక్కజొన్న కల్లాల వద్ద తిరిగి, రైతులు సమస్యలు అడిగి తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపిఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం 2225 రూపాయలు మద్దతు ధర ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంతో మార్క్ ఫెడ్ తరపున ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఖమ్మం జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరకే తమ పంటను అమ్ముకోవాల్సి వస్తుందని, రోజుకు ఒక రేటు పెడుతున్నారని తక్కువలో తక్కువ ఒక ఎకరానికి 40000 ఖర్చు వస్తుందని, అకాల వర్షం భయంతో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సి వస్తుందని . ఖమ్మం జిల్లాలో సుమారు ఒక లక్ష పదివేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వ అధికారుల అలసత్వం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లోరైతులు బొల్లికొండ యాదయ్య, కందిమల్ల పులయ్య, వెంకట్, నాగరాజు,నల్లమోతు వెంకటేశ్వర్లు తదితరులు రైతులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులుబూడిద సురేష్**

మర్రిగూడ, మార్చి23 (జనంసాక్షి)
భగత్ సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులుబూడిద సురేష్ అన్నారు, భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో అఖిలభారత యువజన సమైక్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28తేదిన ప్రస్తుత పాకిస్తాన్ లోని లాహోర్ లో జన్మించి చిన్న వయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారని భారత మాతను బ్రిటిష్ బానిసత్వం నుండి విడిపించడానికి అసమానపోరటం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేలా అమర త్యాగాలకు దేశం గర్విస్తుందని అన్నారు, ఈ ముగ్గురి వీరులను బ్రిటిష్ వలస పాలకులు అన్యాయంగా 1931 మార్చి 23న సాయంత్రం 7:33నిమిషాలకు ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉన్న పంజాబ్ హుసేన్ వాల ప్రావిన్స్ జైల్లో ఈ వీరులను ఉరితీసారని, ఈ వీరులు దేశం కోసం ఉరిని కూడ ఆనందంగా స్వీకరించి విప్లవం వర్ధిల్లాలని నినాదం ఇచ్చిన రోజు మార్చి 23 కనుక ఈ రోజు షాహిద్ దివాసుగా జరుపుకుంటున్నామని అన్నారు, భగత్ సింగ్ త్యాగాలను స్మరించుకుంటూ నేటితరం యువత వారి మార్గంలో నడిచి దేశ ఉజ్వాలా భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మర్రి గూడ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, సిపిఐ మండల పార్టీ కార్యవర్గ సభ్యులు ఆకుల రంగమయ్య, కొనిరెడ్డి గిరి, తిరుగండ్లపల్లిమాజీ ఎంపీటీసీ కొట్టం యాదయ్య,మండల నాయకులు జిల్లా బాలకిషన్, జిల్లా శేఖర్ అనిమల రవి , కిరణ్ ,చింటూ,యాదగిరి,మహేష్ ,యాదయ్య, గిరి, రామారావు , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## విప్లవ వీరుడు కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**చంద్రుగొండ,మార్చి 23( జనంసాక్షి) :** కామ్రేడ్ రాజు గురు, భగత్ సింగ్, సుఖదేవ్ లు ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమిద్దామని సిపిఎం పార్టీ మండల నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి, సిపిఎం మాజీ కార్యదర్శి కామ్రేడ్ హరికిషన్ సింగ్, సూర్జిత్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. వారి ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్దిని వేణు, రాయి రాజా, నర్సింహారావు, రామడుగు వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు పదవ తరగతి స్నేహితురాలికి ఆర్థిక సహాయం

**ఆపదలో ఉన్న స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు**

**పి.ఏ.పల్లి,మార్చి 23(జనంసాక్షి)**
స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల.. స్నేహమేరా బ్రతుకు బాటలో నీడనిచ్చే తోడురా... అనే పదానికి మారు పేరు 2005 - 2006 పదవ తరగతి పూర్వపు విద్యార్థులు. వివరాలకు వెళితే పి.ఏ.పల్లి మండలం మల్లాపురం గ్రామస్తురాలు షేక్ సలీమా భర్త చోటేమియా ఫిబ్రవరి నెలలో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు.తన భర్త మరణంతో కుటుంబం గడవడానికి భారంగా మారింది.ఈ విషయం తెలుసుకున్న తన తోటి స్నేహితులు 2005-2006 పదవతరగతి పూర్వపు విద్యార్థులు ఆర్థిక సహాయంగా 30,000 రూపాయలు అందించి తన స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ లో కూడ తమ స్నేహితురాలి కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. సహాయం అందజేసిన వారిలో చల్ల సైదులు,పిట్టల డిపేందర్, అలివేలు,వంగూరి సరిత,గణపురం ధనలక్ష్మి,షేక్ రఫియా, ఆర్కపల్లి సత్య నారాయణ, అంజనేయులు, నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.



# నీరు లేకపోతే మానవుడికి మనుగడ లేదు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
నీరు లేకపోతే మానవుడికి మనుగడ లేదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రముఖ న్యాయవాది, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు జె.శశిధర్ అన్నారు.ఆదివారం ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందిస్తూ ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి సంరక్షణకై అవగాహన కల్పించారు.ఇంటి గోడలపై స్టిక్కర్స్ అంటిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందని,పొదుపుగా నీటిని వాడుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పరుచుకోవాలని, వర్షాకాలంలో వచ్చిన ప్రతి నీటి చుక్కను ఓడిసిపట్టి



భూమిలో నీరు ఇంకే విధంగా ఏర్పాటు చేసుకొని నీటి సాంద్రతను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్, కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, సభ్యులు వందనపు శ్రీదేవి, మాడిశెట్టి శ్రీనివాస్, సోమ హేమమాలిని, దారం శ్రీనివాస్, దేవరశెట్టి నాగరాజు, కొక్కుల సంపత్, బంగారు పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 1 న సాగర్ లో దాసి సుదర్శన్ చిత్రకళా నిలయం ఏర్పాటు,సంస్మరణ సభ

**నాగార్జునసాగర్,మార్చి 23(జనంసాక్షి)**

ప్రముఖ చిత్రకారుడు జాతీయ అవార్డు గ్రహీత ఆర్ట్ టీచర్, సాహిత్య సాంస్కృతిక కళా రంగాల నిపుణుడు, కాఫీ సినిమా కాస్ట్యూమ్ డిజైనర్ పిట్టంపల్లి సుదర్శన్ ఆకస్మికంగా మరణించి ఏడాది కాలం పూర్తి కావస్తున్నా సందర్భంగా ఏప్రిల్ 1వ తేదీన సాగర్ లోని ఆయన నివాసంలో ఆయన ఇంటిని కళాకారులు చిత్రకారులు సాహిత్య సాంస్కృతిక రంగాల కేంద్రంగా సాగర్లో స్థిర స్థాయిగా నిలిచిపోయేలా సుఖంశం సార్ స్మారక భవనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. గత నాలుగు దశాబ్దాలుగా నాగార్జునసాగర్ లో వివిధ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలకు చిత్రకళ ఫోటోగ్రఫీ తదితర రంగాల్లోని సేవ చేసి ఏప్రిల్ ఒకటి 2024లో అమరుడైనటువంటి పిట్టంపల్లి సుదర్శన్ జ్ఞాపకార్థంగా నాగార్జునసాగర్ లో ఏప్రిల్ 1న సంస్మరణ సభను ఏర్పాటు చేయడం జరిగింది. సుదర్శన్ సహచరులు మిత్రులు, చిత్రకారులు, సాహిత్యకారులు, స్నేహితులు కలిసి దాసి సుదర్శన్ స్మారక కమిటీగా ఏర్పడి ఆయన గృహాన్ని చిత్రకళా నిలయంగా మార్చటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ సందర్భంగా ఇవాళ నాగార్జునసాగర్ ఆయన నివాసం ముందు చిత్రకారులు కళాకారులు కవులు రచయితలు కలిసి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఏప్రిల్ 1న జరిగే ఆయన సంస్కరణ సభ తదుపరి చిత్రకళ నిలయం ప్రారంభానికి జిల్లాలోని రచయితలు కవులు కళాకారులు ఆర్టిస్టులు హాజరై సదస్సులో పాల్గొనాల్సిందిగా సదస్సు నిర్వాహకులుగా ప్రముఖ ఆర్టిస్ట్ కార్టూన్స్ నర్సింగ్ మట్టి మనుషుల వేదిక కన్వీనర్ పాండురంగారావు సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ ఆర్టిస్టులు విజయ్ వెంకట్ రమణ, కిరణ్ స్థానిక జర్నలిస్టు ప్రసాద్,అజయ్ వంశీ తదితరులు సుదర్శన్ మిత్రులకు సహచరులకు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఐరీస్ స్కూల్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు

### గ్రాడ్యుయేషన్ అండ్ కల్చరల్ ఫెస్ట్ సెలబ్రేషన్స్ లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 23(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో గల ఐరీస్ ది స్కూల్ ఐదవ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జరిగిన గ్రాడ్యుయేషన్ అండ్ కల్చరల్ ఫెస్ట్ సెలబ్రేషన్స్ లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ ఎస్.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చిన్నారు లకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. చిన్నారులు అన్ని రంగాల్లో రాణించేలా చిన్నతనం నుండే ప్రోత్సహిం చాలని అన్నారు. ఆ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ భయం, ఒత్తిడి లేని విధంగా విషయాలపై ఆసక్తి పెంచేలా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రత్యేక దినాలలో వేడుకలను నిర్వహిస్తూ చిన్నారుల ప్రతిభను, సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్నా మని అన్నారు. అనంతరం వేడుకలకు హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. వేడుకలలో భాగంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సత్య ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఎం.కోటయ్య, శ్రీ మేధా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, హెచ్ డబ్ల్యూఓ గిరిధర్ రెడ్డి, మెంటర్ డీఆర్పీ శ్రీదేవి, హెచ్ఎం అనసూయ, టీచర్లు జ్యోతి, నవ్య, భవాని, రాధిక, అస్మా,సృజన, ప్రవళిక, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







## సి. సి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం

**వలిగొండ మార్చి 23 (జనం సాక్షి):**

వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో ఎం జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు10 లక్షలు రూపాయల అంచనా వ్యయంతో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ మాజీ,తాజా సర్పంచ్ చేగూరి బిక్షపతి, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో సీ.సి రోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం చేగూరి మల్లేషన్న యువసేన ఏర్పాటు చేసిన చలివేంద్రానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో చేగూరి మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అందిస్తున్నారనీ అన్నారు. ప్రతిపక్ష నాయకులు మహిళలకు 2500 మరియు చదువుకునే యువతులకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారని పదేపదే మాట్లాడుతున్నారు. దీనికి ఒకటే సమాధానం బీసీ కులగణన త్వరలో పూర్తి స్పష్టత వస్తుంది ఆ తర్వాతనే ఒక్కఒక్కటిగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయని అన్నారు. అదే విధంగా మండుతున్న ఎండల్లో రాకపోకలు సాగించే వాహన చోదకుల దాహార్తి తీర్చేందుకు గ్రామంలో చాలివేంద్రం ఏర్పాటు చేశాం అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరగొని నర్సింహ్మా ,మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్, నరగొని రాములు, పెద్దులు, యాదయ్య , అజయ్, పరమేష్, బొల్లారం మల్లేష్ , ఏసూరి మల్లేశం, గోరిగే వెంకటేష్ , నరగొని రాజు, పడమటి గణేష్ రెడ్డి, మురళి , సురేష్, మహేష్ ,బాలక్రిష్ణ, వినయ్ , జక్క సాయి,ప్రసాద్, బన్నీ, సాయి చరణ్, గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్లేషన్న టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాచారం గ్రామంలో పిడుగు పాటుకు 2 పాడి ఆవులు మృతి

### మృతి చెందిన ఆవులను చూసి బోరున విలపిస్తున్న నిరుపేద రైతు నాగయ్య

**దేవరకొండ, మార్చి 23(జనం సాక్షి):**

దేవరకొండ మండలంలోని కాచారం గ్రామపంచాయతీలో నిరుపేద రైతు అబ్బనోని నాగయ్య కు చెందిన రెండు పాడి ఆవులు పిడుగుపాటుకు మృతి చెందాయి. శనివారం సాయంత్రం 8 గంటల సమయంలో అకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులు, ఉరుము మెరుపులతో కూడిన స్వల్ప వర్షంతో పాటు పిడుగు పడింది. చెట్టుకు కట్టేసి ఉన్న రెండు ఆవులు పిడుగుపాటుకు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. రెండు పశువులు (ఆవులు) పిడుగుపాటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆవుల విలువ దాదాపుగా 1 లక్ష 20 వేల రూపాయలు ఉంటుందని, రైతు అబ్బనోని నాగయ్య కు ఆవులే జీవనాధారం అని గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని గ్రామస్తులు, పరిసర భూముల రైతులు భారీ ఎత్తున సందర్శించి నిరుపేద రైతు అబ్బనోని నాగయ్యను ఓదార్చారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే ప్రమాదాలను ప్రభుత్వం గుర్తించి ఇలాంటి పేద రైతులకు వెంటనే ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించవలసిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉందని గ్రామస్తులు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. బాధితుడు నాగయ్య, అతని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ అప్పుచేసి ఆవులను కొంటె చివరికి దుఃఖమే మిగిలిందని, తమ జీవనాధారం లేక జీవించే పరిస్థితిని కోల్పోవడం బాధగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు.



## మైసిగండి మైసమ్మ తల్లిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు

### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, మార్చి 23(జనంసాక్షి)**

మైసిగండి మైసమ్మ తల్లిని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దర్శించుకున్నారు. ఆదివారం మైసమ్మ తల్లి దేవాలయంలో మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైసమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలి అయన అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, నల్ల రఘుమా రెడ్డి తదితరులు ఉన్నారు.

## చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నాయకుని తండా కు చెందిన సపావత్ కిచ్యా నాయక్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని వారి ఎస్.ఎస్.సి బ్యాచ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో చనిపోయిన కుటుంబానికి 40,500రూ,, ఆర్థిక సహాయం అందశేశారు. ఈ కార్యక్రమంలో మేరావత్ మునినాయక్, నాగేందర్ నాయక్, సోమ్లా నాయక్, జైలాల్ నాయక్,రమేష్ నాయక్, కుటుంబ సభ్యులు,తదిరతులు పాల్గొన్నారు.



# పిల్లలను ఒత్తిడికి గురి చేయవద్దు

## స్మార్ట్ కిడ్జ్ గ్రాడ్యుయేషన్ డే లో డాక్టర్ కూరపాటి ప్రదీప్

## హుషారెత్తించిన చిన్నారుల నృత్యాలు



**ఖమ్మం, మార్చి 23, (జనంసాక్షి) :**
తల్లిదండ్రులు తమ పిల్లలను మార్కుల కోసం ఒత్తిడి చేయవద్దని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, యువం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ తెలియజేశారు.స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో డాక్టర్ కూరపాటి ప్రదీప్ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన గ్రాడ్యుయేషన్ డే సంబురాల్లో డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించేలా తల్లిదండ్రులు తమ పిల్లలను సన్నద్ధం చేయాలని కోరారు. పిల్లలు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడానికి పేరెంట్స్ అంతర్గతంగా తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలే తప్ప ఒత్తిడికి గురి చేయకూడదని పేర్కొన్నారు. పిల్లల అభిరుచులను బట్టి ఉన్నతంగా ఎదిగేలా సహకరించాలి అన్నారు. నైతిక విలువలతో కూడిన ఉత్తమ విలువలను ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులకు నేర్పాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు టీచర్లు విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. కష్టాలు ఎదురైనప్పుడు మానసికంగా కృంగిపోకుండా ధైర్య సాహసాలతో ఎదుర్కొనే సామర్థ్యాలను పెంచాలని తెలిపారు. క్రీడా పోటీలల్లో , చదువుల ఫలితాలలో ఓటమి చెందినంతమాత్రాన పిల్లలను వేధింపులకు గురి చేయకూడదని సూచించారు. ఓడిపోవడం ద్వారా కూడా భవిష్యత్తులో మరెన్నో ఘన విజయాలు సొంతం చేసుకుంటారనే అవగాహనను విద్యార్థులకు నేర్పాలని వివరించారు. గ్రాడ్యుయేషన్ డే ద్వారా చిన్నారుల్లో మానసికస్థైర్యం , కొత్త అభిరుచులు పెంపొందుతాయని తెలిపారు. పిల్లలను చదువులకే పరిమితం చేయకుండా క్రీడా, సాంస్కృతిక, సామాజిక అంశాలలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దాలని డాక్టర్ కూరపాటి ప్రదీప్ కోరారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ ఆల్ రౌండర్లుగా తీర్చి దిద్దుతున్నామని వివరించారు. నేషనల్ ఒలింపియాడ్ లు, ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో, క్రీడలు, సాంస్కృతికం తదితర అన్ని అంశాలలో చిన్నారులను ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు ఇక ముందు కూడా తమ పాఠశాలకు సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిజిఐడిసి రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు,ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, కార్పొరేటర్లు శ్రావణి సుధాకర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. సభలో విద్యార్థులకు అతిథులు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించారు. సభా అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హుషారెత్తించాయి.







## పన్నాల సంజీవరెడ్డి విగ్రహావిష్కరణ

**ఆత్మకూరు మార్చి 23, (జనంసాక్షి) :**
ఆత్మకూరు మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచి పన్నాల సంజీవరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆదివారం మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సంజీవరెడ్డి నాకు క్లాస్ మెట్ మంచి మిత్రుడు సర్పంచిగా పాత సూర్యాపేట కు గత పది సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ అభివృద్ధికి చేసిన కృషి ని అభివృద్ధిని కొని యాడాడు తదనంతరం గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పన్నాల అలివేలు వారి కుమారులు ,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూ డి నరసింహారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, జిల్లా నాయకులు కసాగానీ బ్రహ్మంగౌడ్, మాజి జెడ్పీటిసి జీడి బిక్షం, పగడాల ఉపేందర్ రెడ్డి, ముద్దం మధుసూదన్ రెడ్డి, గోపగానీ మల్లయ్య, గుణిగంటి బిక్షం, మిర్యాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు

**రామన్నగూడెం మార్చి 23, (జనంసాక్షి) :**



మండల పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రామన్నగూడెం గ్రామానికి చెందిన బత్తుల విష్ణుకు సంబంధించిన ఇసుక ట్రాక్టర్ ను ఆదివారం సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని మండల పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని మరియు రూ. 5,00,000/- జరిమానా చెల్లించే విధంగా స్థానిక తహసిల్దారు ముందు బైండ్ ఓవర్ చేయబడునని మండల పరిధిలో వాగు వెంట ట్రాక్టర్లు వెళ్ళకుండా %జీజదీ% తో గాతులు కూడా తవ్వించడం జరిగింది ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ హెచ్చరిక చేశారు.

# ఘనంగా కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి




**ఆత్మకూర్ ఎస్ మార్చి 23, (జనంసాక్షి) :**
దేశ స్వతంత్రం కోసం నవ్వుతూ ఉరి కంబాలెక్కిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 94 వర్ధంతిని ఏపూర్ డి వై ఎఫ్ ఐ కమిటీ ఆధ్వర్యంలోఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగినది.భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్, డివైఎఫ్ఐ మాజీ నాయకులు అవిరె అప్పయ్య మాట్లాడుతూ మా దేహం ముక్కలైన భరిస్తాం కానీ ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ నినదించిన గొప్ప స్వతంత్ర పోరాట యోధులు కామ్రేడ్ భగత్ సింగ్ అన్నారు. ఈ దేశంలో దోపిడి శక్తుల పెత్తనం ఏ రూపంలో ఉన్న ఈ దేశ స్వతంత్రం సంపూర్ణం అయినది కాదు అన్నారు. భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశభక్తి కలిగి ఉన్నాడని అతని త్యాగం బ్రిటిష్ పాలన నుండి విముక్తి మాత్రమే కోరుకోలేదు అతను సామాజిక విప్లవాన్ని కోరుకున్నాడని ఇంకిలాబ్ జిందాబాద్ నినాదం ద్వారా సమాజంలో ఉన్న అన్ని రకాల అన్యాయాలను తుడిచి పెట్టాలని కోరుకున్నాడని అన్నారు. సామాజిక సమానత్వం రాజకీయ నైతికత ప్రజల హక్కుల రక్షణ రక్షించే సంపూర్ణ స్వాతంత్రం కావాలని కోరుకున్నాడని పేద మధ్యతరగతులు తేడాలు లేకుండా కులం మతం ప్రాంతం బేధం లేని సమాజం కోసం ఆయన ప్రాణతాగం చేశాడని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసినప్పుడు మాత్రమే ఆయన ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు . భగత్ సింగ్ ఆశయాలైన మతోన్మాదానికి కులాలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపన కోసం సమాజంలో జరుగు అన్యాయాలపై. భగత్ సింగ్ స్ఫూర్తితో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నూకలగిరి ప్రసాద్ రెడ్డి ,ఎరుకల నాగరాజు నవీల రవి,అవిరె కరుణాక,ర్ జానీమియా, మల్లయ్య, వీరమల్లు, తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
నాణ్యమైన వస్తు సేవలను అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 9వ వార్డు కాసరబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సంధ్య శారీ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందాలంటే నాణ్యత ముఖ్యమని అన్నారు.నాణ్యమైన వస్తువులను విక్రయించగలిగితే వినియోగదారుల నమ్మకాన్ని పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, దుకాణ నిర్వాహకురాలు సంధ్య, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, రెబల్ శ్రీనివాస్, పిడమర్తి ప్రసాద్, పిడమర్తి శంకర్, సైదులు, రవీందర్, విజయ్, హరికృష్ణ, మౌనిక,హరిక తదితరులు పాల్గొన్నారు.









సూర్యాపేట : విప్లవ యోధులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు



# ఘనంగా బివి రాజు జన్మదిన వేడుకలు

**బూర్గంపహాట్ మార్చి 23 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం అంబేద్కర్ కూడలిలో జిల్లా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ బి.వి రాజు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కళ్యాణి, పూజల లక్ష్మీ, జిల్లా జనరల్ సెక్రెటరీ పిట్టల కమలమ్మ, పినపాక నియోజకవర్గ అధ్యక్షురాలు హలొత్ శారద, మండల అధ్యక్షురాలు కలివెందుల మంగ లు కలసి వృద్ధాశ్రమంలో కేక్ ను కట్ చేసి వృద్ధులకు చీరలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఎస్క్యూటివ్ మెంబర్ బూసిపాక జయమ్మ, సంస్థ కమిటీ సభ్యులు, వృద్ధాశ్రమం వారు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే గెలిపించండి

**అధికారం కోసం ఉచితపథకాల పేరుతో ప్రజలను ఆకర్షిస్తున్నారు..**

**ప్రజా చైతన్య కళ యాత్ర లో ప్రలోభాలకు గురిచేసే వారికి బుద్ది చెప్పండి..**

**ఎండి.జాహంగీర్**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి..**




**మోత్కూర్ మార్చి 24 (జనం సాక్షి):**
ప్రజల మధ్యన ఉంటూ, నిరంతరం ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ. జాహంగీర్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజా చైతన్య కళ యాత్ర మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ కూడలిలో కురిమేటి యాదయ్య అధ్యక్షతన సభ జరిగింది. సభకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎండీ.జాహంగీర్ మాట్లాడుతూ,ప్రస్తుత రాజకీయాలు డబ్బుల మాయమై ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ, స్వార్ధ ప్రయోజనాలకోసం ఎన్నికలప్పుడు అమలుకానీ హామీలు ఇచ్చి,గెలిచిన తరువాత హామీలు అమలు చేయడంలో విఫలం అవుతున్నారని విమర్శించ్చారు. ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వెయ్యాలని కోరారు. ప్రలోభాలకు గురిచేవారికి బుద్ధి చెప్పి, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యల కోసం పనిచేసే వారిని గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనం శాంతి కూమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు అవారు గోవర్ధన్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,రజక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, మెతుకు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ**

**మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం**





**పెన్ పహాడ్ మార్చి 23 (జనం సాక్షి):**
మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ పోరాటంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తమ రక్త మాంసాలను ఉడికించి మాదిగ జాతి భవిష్యత్ తరాలకు చిరకాల స్వప్నంగా మిగిలాడని ఆయన పోరాట ఫలితమే నేటి ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అన్నారు మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, మండల,గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వల్లనే నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని అన్నారు 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కమిట్మెంట్ కాన్సెప్ట్ గా జాతి ఉద్యమాలను నిర్వహించారని దీని ద్వారానే మందకృష్ణ మాదిగ ప్రభుత్వాల మెడలు వంచి వర్గీకరణ సాధించడం జరిగిందని మందకృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ సాధ్యమయ్యేది కాదని తెలిపారు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఎస్సీ వర్గీకరణకు సానుకూలం చేసే విధంగా చర్చలు జరిపారని అన్నారు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చేయడంతో మాదిగల 70 ఏళ్ల కల నెరవేరిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగల కు రిజర్వేషన్ అందిస్తే మందకృష్ణ మాదిగ దళితుల అన్ని కులాలకు వర్గీకరణ ద్వారా అందరికీ సమాన రిజర్వేషన్లు కలిగే విధంగా కృషి చేశారని తెలిపారు మాదిగల న్యాయమైన పోరాటాన్ని గుర్తించిన ప్రభుత్వాలు వర్గీకరణ చేపట్టినందుకు ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గ్రామస్తులకు అన్న వితరణ కార్యక్రమం చేపట్టి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి సంబరాలు చేశారు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు మేకల సందీప్ రాజ్ మాదిగలకు సైదమ్మ జ్ఞాపకార్థం డబ్బులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ములుగూరి రాజు, జిల్లా నాయకులు తిరుమలేష్, మండల అధ్యక్షులు గుగ్గిళ్ళ శ్యాంసన్, గ్రామ శాఖ అధ్యక్షులు గుగ్గిళ్ళ పిచ్చయ్య, గౌరవ సలహాదారు గుగ్గిళ్ళ ఏడుకొండలు, ఉపాధ్యక్షులు మేకల నాగేష్, ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, కోశాధికారి నన్నెపంగ కిరణ్, గ్రామ పెద్దలు దొంగరి సైదులు, ఆర్తి శ్రీనివాస్, అరవింద్, అంజయ్య, సుధాకర్, అబ్రహం, వెంకన్న, గోవర్ధన్, వినయ్, సతీష్, సంపత్, కె . సతీష్, శ్రీను, సంపత్, లింగయ్య, పుష్ప, మోజెష్, ప్రవీణ్, సైదులు, రవి, జాన్సీ, సైదమ్మా, వెంకటమ్మ, శ్రీలత, ఉమారాణి, రేణుక ముత్తమ్మ, చంద్రకళ వెలిషమ్మ,,శారదా, తదితరులు పాల్గొన్నారు...



## ఎంపిఎల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన బోడు ఎస్ ఐ శ్రీకాంత్

**టేకులపల్లి, మార్చి 23 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలోని మొక్కంపాడు యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న( ఎం పి ఎల్ ) మండల స్థాయి క్రికెట్ పోటీలను బోడు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కాంత్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువుల్లో కూడా రాణించాలని అన్నారు. గ్రామాలలో క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యతతో పాటు నైపుణ్యతను కలిగిస్తాయని, సహజంగానే క్రీడలు శారీరకంగా, మానిసోల్లాసాన్ని ఇస్తుందన్నారు. అదే విధంగా తక్కువ టైంలో టోర్నమెంట్ ఏర్పాటు కు కృషి చేసిన క్రీడ నిర్వాహకులకు , యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బానోత్ రవి మొక్కంపాడు పంచాయతీ గ్రామంలో ప్రముఖులు బానోత్ వాలునాయక్,మాలోత్ రాందాస్ నాయక్, దొర పటేల్ బీజ్జ,రామయ్య,ఈసం అంజయ్య, రామారావు, రాజబాబు, చంద్ర శేఖర్ బి సురేష్, ఎం.నరేష్,బి.రవీందర్, దొర,ప్రకాష్, సుభాష్, అబ్బాస్, టిల్లు రెబల్,రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ యూనియన్ల విలీన సభను జయప్రదం చేయండి



**టేకులపల్లి, మార్చి 23 (జనంసాక్షి):** మార్చి 25న హైదరాబాదులో జరుగు ఐ ఎఫ్ టి యు అనుబంధం రెండు హమాలీ యూనియన్ల విలీనసభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ%డ%మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం టేకులపల్లి లో హమాలీ ముఠా అడ్డా వద్ద బొడ మంచా అధ్యక్షతన కార్మికులతో నిర్వహించిన ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో పాలకులు వైఫల్యం చెందారని విమర్శించారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వలన మోకాళ్ళ నొప్పులు, నడుం నొప్పులతో బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 50సం వయసు దాటిన హమాలీలకు నెలకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పక్కా గృహాలు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీం మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బొడ మంచా,గుగులోత్ నాగేశ్వరరావు, గుగ్గిళ్ళ శంకర్, చంద్రు, లచ్చు,సురేందర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి సంభాని

**టేకులపల్లి, మార్చి 23(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్గీయ పూనెం రామచంద్రయ్య సతీమణి పూనెం పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సులానగర్ గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ బుధవారం రోజున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్ర మంత్రి సంభాని చంద్రశేఖర రావు ఆదివారం మృతుల స్వగృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పూనెం రామచంద్రయ్య ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పనులతో పాటు సేవలు చేశారని, వారి కుటుంబంతో పాటు రాజకీయంగా ఎంతో అనుబంధం ఉందని అన్నారు. వారి కుమారులు సుధీర్, ముక్తేశ్వరరావులను యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సులానగర్ గ్రామానికి చేరుకొని రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను, కుమారులు రమేష్, చెన్నయ్య లను పరామర్శించారు. చిన్న వయసు నుండే కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ, వైస్ ఎంపీపీగా ఎదిగారని, చిన్న వయసులోనే రోడ్డు ప్రమాద రూపంలో కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. టేకులపల్లి మండల ప్రజలతో తనకు ఎంతో అనుబంధం ఉందని అన్నారు. మాజీ మంత్రి సంభాని వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలే ప్రసాదరావు, మాలప్రోలు జయరాజు, రాసి మల్ల నరసయ్య, ఉండేటి ఇర్మియ, ఉండేటి దేవరాజు, ఉండేటి అబ్రహం, తోడేటి సుందరం, మాజీ సర్పంచ్ పూనెం చంద్రకళ, పూనెం లవ్ కుమార్ తదితరులు ఉన్నారు.





## ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ పుట్టినరోజు వేడుకలు

### డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి

**మోత్కూర్ మార్చి 24 (జనంసాక్షి):** ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్,రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్ జన్మదిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్దా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసిన డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అనంతరం ఆయనతో పాటు ప్రీతమ్ నివాసానికి వెళ్లిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య,బుషిపాక రమేష్ తో పలువురు నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు తండా సత్తయ్య, చేతరాసి వీరస్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ,మార్కెట్ డైరెక్టర్ సమీరుద్దీన్,మండల ఉపాధ్యక్షుడు పమునుగుళ్ల రవి, మండల కాంగ్రెస్ కార్యదర్శులు కప్పే వెంకన్న %డ% బత్తిని శేఖర్,టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్,పురుగుల నర్సింహ, గద్దం లక్ష్మయ్య,ఎండీ ఆయాజ్,మాజీ యూత్ అధ్యక్షుడు మెంట నగేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఆకుల రవి,మైనార్టీ అధ్యక్షుడు ఎండీ బాబర్, అన్నెపు నర్సింహ,గణగాని నగేష్,ఎండీ జానీ,అన్నెపు సతీష్,దాసరి ప్రవీణ్, గోపాల్దాస్ భిక్షం,కొక్కుల సత్యనారాయణ,మునీర్, సామల ప్రకాశ్ రెడ్డి, అమీర్,కుర్మిళ్ల రాములు,అబ్బాస్,నల్ల రామ నర్సయ్య, తొంట నరేష్,ఊర సోమయ్య,నిమ్మల రమేష్, గణపాక నవీన్, సలీం,బుర్ర కిషోర్,దేశపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.






## స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా

**ఆళ్లపల్లి మార్చి 23 (జనంసాక్షి)** స్థానిక సంస్థల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సిపిఐ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అవుతుందని అధికార%శ% ఉన్నా లేకున్నా ప్రజల గుండెల్లో ఉందని, పేద ప్రజల కోసం పుట్టిన పార్టీ పేద ప్రజలు ఉన్నంతవరకు ఉంటుందన్నారు. భారతదేశ పోరాట వీరులని తయారు చేసింది కమ్యూనిస్టు పార్టీ అని నాటి స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం తెలంగాణ రాష్ట్ర పోరాటం నిత్యం పోరాటం చేసుకుంటూనే పోరాటాల ద్వారాను సమస్యలు పరిష్కారం అవుతాయని వారన్నారు. రారన్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేసుకోవాలని ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 15 వరకు అన్ని గ్రామ కమిటీలను పూర్తి చేసి మండల మహాసభ ఏర్పాటు చేసుకోవాలని ఈసారి మండల మహాసభ మర్కోడు గ్రామంలో పెట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య,రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు పరమ ఇమ్మనియేల్,సిపిఐ మండల సహాయ కార్యాదర్శులు వజ్జ పగడయ్య, కొమరం హనుమంతరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు రహీం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంట సహదేవ్, మండల నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మి, శివ, సురేందర్, సూర్యనారాయణ, నర్సింహారావు, కాంతారావు, సతీష్, శివ, ఏఐవైఎఫ్ నాయకులు ప్రశాంత్ గణేష్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

